క్లుప్తంగా...

నేడు కరెంటు ఉండని ప్రాంతాలు

కీసర: నాగారం విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని 11కేవీ బాపిరెడ్డినగర్, 11కేవీ శిల్పానగర్ ఫీడర్ల మరమ్మతుల కారణంగా సోమవారం ఉదయం 10.30 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు ఎల్లారెడ్డి కాలనీ, చక్రధార ఎన్‌క్లేవ్, బాబురెడ్డినగర్, మోడీ అపార్ట్‌మెంట్స్, లోటస్ కాలనీ, లక్ష్మీనగర్, ప్రగతినగర్, శిల్పానగర్, నాగారం పరిధిలో విద్యుత్ అంతరాయం ఉంటుందని నాగారం విద్యుత్ ఏఈ కామేశ్వర రావు తెలిపారు.

దరఖాస్తు చేసుకున్న బీసీలందరికీ రూ.లక్ష ఇవ్వాలి

మేడ్చల్: బీసీలకు ప్రభుత్వం అందిస్తున్న రూ.లక్ష ఆర్థిక సహాయాన్ని దరఖాస్తు చేసుకున్న అందరికీ ఇవ్వాలని బీసీ విద్యార్థి సంఘం కేంద్ర కమిటీ సభ్యుడు గోదా అరుణ్‌కుమార్‌యాదవ్ డిమాండ్ చేశాడు. బీసీలలో 96 కులాలుండగా కేవలం 14 కులాలకు మాత్రమే ప్రభుత్వం రుణాలు ఇస్తున్నారని, అందులో దరఖాస్తు చేసుకున్న అందరికీ రూ.లక్ష సహాయం అందించాలని అన్నారు. మిగిలిన బీసీ కులాలకు వెంటనే లక్ష స్కీం వర్తింపజేయాలని డిమాండ్ చేశాడు.

గ్రామదేవతల ఆలయ నిర్మాణానికి విరాళం



ఆలయ నిర్మాణానికి విరాళమిస్తున్న రవీందర్‌రెడ్డి

పోచారం: పోచారంలో సుమారు రూ.2 కోట్ల అంచనా వ్యయంతో బద్దం జగన్మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో దాతల సహకారంతో గ్రామదేవతల ఆలయ నిర్మాణం జరుగుతోంది. ఇందులో భాగంగా మెత్కుపల్లి రవీందర్‌రెడ్డి రూ.5 లక్షల విరాళాన్ని ఆదివారం అందజేశారు. సామల యాదిరెడ్డి రూ.5 లక్షలు, బద్దం రామకృష్ణారెడ్డి రూ.2.5 లక్షలు, అనంతరెడ్డి రూ.2.5 లక్షలు, మెత్కుపల్లి దామోదర్‌రెడ్డి రూ.2.5 లక్షలు, మెత్కుపల్లి లక్ష్మారెడ్డి రూ.1.11 లక్షలు, ఆకిటి సుధీర్‌రెడ్డి రూ.1.11 లక్షలు, మెట్టు మహేందర్‌రెడ్డి రూ.1.11 లక్షలు ఆలయ నిర్మాణానికి విరాళాలు ఇచ్చినట్లు జగన్మోహన్‌రెడ్డి తెలిపారు. గ్రామస్తులు మధుసూదన్‌రెడ్డి, సత్యనారాయణ, జయపాల్‌రెడ్డి, సామల కొండల్‌రెడ్డి పాల్గొన్నారు.

బీజేపీ ఇంటింటి ప్రచారం



మేడ్చల్‌రూరల్: మహాజన్ సంపర్క్ అభియాన్‌లో భాగంగా బీజేపీ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని బాసిరేగడి, జ్ఞానాపూర్, కేవీ రెడ్డి నగర్‌లో బీజేపీ నాయకులు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం, ప్రధాని మోదీ చేపట్టిన అభివృద్ధి పనులను వివరిస్తూ ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ మోహన్‌రెడ్డి, కౌన్సిలర్లు సరస్వతి, హంసరాణి, నాయకులు క్రిష్ణాగౌడ్, అర్జున్, రవీందర్‌గౌడ్ పాల్గొన్నారు.

కీసర పంచాయతీ పరిధిలో..

కీసర: మహాజన్ సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా కీసర పంచాయతీ పరిధిలోని నూకలగూడెంలో ఆదివారం బీజేపీ గ్రామశాఖ అధ్యక్షుడు బండారి శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రధాన మంత్రి నరేంద్రమోదీ చేపట్టిన అభివృద్ధిని ఇంటింటికీ తిరిగి వివరించారు. నాగారం మున్సిపాలిటీలో బీజేపీ అధ్యక్షుడు వేణుగోపాల్ ఆధ్వర్యంలో ఇంటింటికి తిరుగుతూ నరేంద్ర మోదీ సుపరిపాలన గురించి వివరించారు. కార్యక్రమంలో బోగారం ఎంపీటీసీ సభ్యుడు సింగిరెడ్డి వెంకట్‌రెడ్డి, నల్ల వెంకట్‌రెడ్డి, బండారి శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పేదలందరికీ వైద్య సేవలు అందాలి

బోడుప్పల్: ప్రతి ఒక్కరికీ మెరుగైన వైద్య సేవలు అందించాలని బోడుప్పల్ డిప్యూటీ మేయర్ కొత్త లక్ష్మీరవిగౌడ్ అన్నారు. చెంగిచర్ల ఇందిరానగర్ కాలనీలో ఆదివారం రామంతాపూర్ జె.ఎస్.పి.ఎస్ ప్రభుత్వ హోమియో వైద్య కళాశాల ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. సమాజంలో ప్రతి ఒక్కరికీ వైద్య సేవలు అందించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో క్యాంపు ఆఫీసర్ డాక్టర్ పొన్నం అనిల్‌కుమార్, డాక్టర్లు ఝాన్సీ, కీర్తి, సురేందర్, శ్రావణి పాల్గొన్నారు.



నేటి నుంచే రైతన్న అకౌంట్లోకి..



- కొత్తగా 4 వేల మంది రైతులకు రైతుబంధు
- మేడ్చల్ జిల్లాలో 47,506 మంది రైతులకు..
- ఖాతాల్లో నేరుగా జమ కానున్న నగదు
- ప్రభుత్వ ఆదేశాలతో పంపిణీకి వ్యవసాయశాఖ సిద్ధం

సాక్షి, మేడ్చల్ జిల్లా: వానాకాలం రైతుబంధు పంపిణీ ప్రక్రియ సోమవారం నుంచి కొనసాగనుంది. ఈ మేరకు జిల్లా వ్యవసాయ శాఖ అవసరమైన చర్యలు తీసుకోవటంతో పాటు కొత్తగా రైతు బంధుకు అర్హత సాధించిన వారి ఖాతాలను అప్‌డేట్ చేసే పనిలో నిమగ్నమైంది. మేడ్చల్–మల్కాజిగిరి జిల్లాలో కొత్తగా 4 వేల మంది అన్నదాతలు రైతు బంధు పొందడానికి అర్హత సాధించారు. జిల్లాలో మొత్తం 47,506 లబ్ధిదారులు(రైతుల) తుది జాబితాను వ్యవసాయ శాఖ సిద్ధం చేయటంతో.. వారి ఖాతాల్లో నేరుగా రూ.40.07 కోట్ల నగదు జమ కానుంది. 'ధరణి' పోర్టల్ ఆధారంగా రైతుబంధు కింద పెట్టుబడి సాయం పొందే అన్నదాతల సంఖ్యను వ్యవసాయ శాఖ ఖరారు చేసింది. జిల్లావ్యాప్తంగా 47,506 మంది రైతులకు సంబంధించి పట్టాదారు పాసు పుస్తకాలు, బ్యాంకు ఖాతాలు, ఆధార్ నంబర్లతో అనుసంధానం అయ్యాయి.

- రైతుబంధు కింద పెట్టుబడి సాయం నగదు బదిలీని తక్కువ నుంచి ఎక్కువకు చేపట్టనున్నట్లు వ్యవసాయశాఖ అధికారులు పేర్కొంటున్నారు. తొలిరోజు ఎకరంలోపు ఉన్న రైతుల ఖాతాల్లో నగదు జమ చేస్తారు. రెండో రోజు రెండెకరాల్లోపు ఉన్న వారికి, మూడో రోజు మూడెకరాలు ఉన్న వారికి.. ఇలా పదో రోజున పదెకరాల్లోపు ఉన్న రైతులకు నగదు బదిలీ చేస్తారు. పది ఎకరాలకు మించి ఉన్న రైతులకు 11వ రోజు నుంచి డబ్బులు జమచేసి వానాకాలం సీజన్ ప్రక్రియను ముగిస్తారు.

కొత్తగా 4 వేల మంది అన్నదాతలకు..

- యాసంగి సీజన్ తర్వాత భూముల క్రయ విక్రయాలు, యాజమాన్య హక్కుల బదిలీల్లో జరిగిన మార్పులు, చేర్పులు, వారసత్వ పట్టాల మార్పిడి తదితర వాటికి సంబంధించి రైతుబంధు దరఖాస్తు చేసుకునేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించింది. దీంతో జిల్లాలో దాదాపు 4 వేల మంది రైతులకు కొత్తగా రైతుబంధు పొందేందుకు అవకాశం లభించింది.

అర్హులందరికీ రైతుబంధు

ప్రభుత్వ ఆదేశాల మేరకు రైతుబంధు సాయం అందించేందుకు అన్నీ సిద్ధం చేశాం. రైతుబంధు కింద పెట్టుబడి సాయం పొందుతున్న వారి వివరాలతో ఆన్‌లైన నమోదు ప్రక్రియ పూర్తయింది. సోమవారం(నేటి) నుంచి రైతుబంధు కింద నగదు అన్నదాతల ఖాతాల్లో జమ కానుంది.

– మేరి రేఖ, జిల్లా వ్యవసాయ అధికారి, మేడ్చల్-మల్కాజిగిరి

మేడ్చల్‌లో ... బోనాల సందడి షురూ



మేడ్చల్: నగరంలోని గోల్కొండ బోనాల తర్వాత ప్రారంభమయ్యే బోనాల సందడి మేడ్చల్‌లో ఆదివారం ప్రారంభమైంది. పట్టణంలోని వివిధ ఆలయాలకు మరమ్మతులు మొదలు పెట్టారు. రంగులు వేసి అందంగా ముస్తాబు చేస్తున్నారు. ఏడుగుళ్ళ వద్ద వివిధ కాలనీలవాసులు ఆదివారం బోనాలను సమర్పించారు. సికింద్రాబాద్ ఉజ్జయిని బోనాల రోజు మేడ్చల్‌లో పండగను నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నారు.

గూడురు ఆంజనేయులుగౌడ్ జన్మదిన వేడుకలు



నాగారం బీఆర్‌ఎస్ నేత గూడురు ఆంజనేయులుగౌడ్ జన్మదిన వేడుకలు

కీసర: నాగారం మున్సిపాలిటీకి చెందిన బీఆర్‌ఎస్ సీనియర్ నేత గూడురు ఆంజనేయులుగౌడ్(గూడురు అంజన్న) జన్మదిన వేడుకలను ఆదివారం దారలమ్మ దేవాలయం వద్ద బీఆర్‌ఎస్ నేతలు, నాయకులు, అభిమానుల మధ్య ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో నేతలు మధుగౌడ్, కోటేశ్వరరెడ్డి, రాంప్రసాద్, రాజేష్, శ్రీనివాస్‌రావు, సురేందర్‌రెడ్డి, మహిపాల్‌రెడ్డి, యాదగిరి, మౌనిష్, సూర్యనారాయణరెడ్డి, భిక్షపతి, ఆనందరాజ్, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

కారు ఢీకొని ద్విచక్రవాహనదారుడి మృతి

కీసర: కారు ఢీకొని ద్విచక్ర వాహనదారుడు మృతి చెందిన ఘటన కీసర పోలీస్‌స్టేషన్ పరిధిలోని నాగారం మున్సిపాలిటీ రాంపల్లి చౌరస్తాలో చోటుచేసుకుంది. సీఐ రఘువీర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం దమ్మాయిగూడ మున్సిపాలిటీ సిద్ధార్థ కాలనీలో నివాసముండే ధరావత్ సుధాకర్(42) తన భార్య భారతితో కలిసి ద్విచక్ర వాహనంపై ఘట్‌కేసర్ నుంచి దమ్మాయిగూడకు వెళ్తుండగా రాంపల్లిచౌరస్తా సమీపంలోకి రాగానే అతివేగంగా వచ్చిన కారు వీరిని ఢీకొట్టింది. దీంతో సుధాకర్ కింద పడిపోగ తీవ్రగాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం సుధాకర్‌ను ఆస్పత్రికి తరలించగా వైద్యులు పరీక్షించి మృతి చెందినట్లు తెలిపారు. మృతుడు వెయిట్‌బ్రిడ్జి ఆపరేటర్‌గా పనిచేస్తున్నాడు. ఈ మేరకు మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

నియామకం



పోచారం: బీజేపీ పోచారం మున్సిపాలిటీ ఉపాధ్యక్షుడిగా కడారి శ్రీను, ఇటికల శ్రీను, ప్రధాన కార్యదర్శిగా కోన మల్లేష్, కార్యదర్శిగా రంజిత్ సింగ్, కార్యవర్గ సభ్యుడిగా పరుశురాములు నియమితులయ్యారు. ఈమేరకు ఆదివారం నియామక పత్రాలను ఎస్టీ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యుడు బిక్కునాథ్ నాయక్, పోచారం మున్సిపల్ అధ్యక్షుడు నానావత్ సురేష్ నాయక్ అందజేశారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు అచ్చిని నర్సింహ, రాజా రమేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అంబేడ్కర్ ఆశయ సాధనకు కృషిచేయాలి



కీసరలో అంబేడ్కర్ విగ్రహానికి జ్ఞానమాలలో రామిడి స్వప్న విజయ్‌రెడ్డి



అంబేడ్కర్ పూలమాల కార్యక్రమంలో రామయ్య, రవికాంత్

కీసర: అంబేడ్కర్ ఆశయ సాధనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని కీసర గ్రామపంచాయతీ 4వ వార్డు సభ్యురాలు రామిడి స్వప్నవిజయ్‌రెడ్డి అన్నారు. కీసర చౌరస్తాలో అంబేడ్కర్ విగ్రహానికి ఆదివారం జ్ఞాన మాల సమర్పణ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ నేడు స్థానిక సంస్థలో 50 శాతం మహిళలకు రిజర్వేషన్లు వచ్చాయంటే అంబేడ్కర్ రాసిన రాజ్యాంగం పుణ్యమేనన్నారు. అంబేడ్కర్ సంఘ అధ్యక్షుడు మొర్గు రవీందర్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు ఆంజనేయులు, కీసరగుట్ట ట్రస్టు బోర్డు సభ్యుడు శీలం శ్రీనివాస్, నేతలు జూపల్లి రవీందర్, దయానంద్‌గౌడ్, మల్లేష్, సాయినాథ్, కృష్ణారెడ్డి, సాయియాదవ్, పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.

అంబేడ్కర్ మార్గాన్ని అనుసరించాలి

ఘట్‌కేసర్: అంబేడ్కర్ పయనించిన మార్గం, విధానాలను అనుసరించాలని మున్నూరు కాపు మున్సిపల్ అధ్యక్షుడు రామయ్య, ప్రధాన కార్యదర్శి బోర రవికాంత్ అన్నారు. పట్టణంలోని నిర్వహించిన అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆయన ఆశయాలను నెరవేరాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. కార్యక్రమంలో అరుణ్‌కుమార్, నందు, దాసు, బాలయ్య, అనిల్‌కుమార్, మల్లేశ్, భరత యశ్వంత్, విజయ్, అనుశ్, వెంకటేశ్వర్‌రావు, రూపేశ్‌కుమార్, కృష్ణంరాజు, నిఖిల్, జీవన్ పాల్గొన్నారు.

నియోజకవర్గంలో 5 వేల మందికి దళిత బంధు ఇవ్వాలి



ఘట్‌కేసర్‌లో ఎమ్మార్పీఎస్ బహిరంగ సభ వాల్‌పోస్టర్ ఆవిష్కరిస్తున్న మల్లేశ్

ఘట్‌కేసర్: హైదరాబాద్‌లో ఈనెల 30న నిర్వహించే బహిరంగ సభను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మీసాల మల్లేశ్ ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలోని ఎమ్మార్పీఎస్ కార్యాలయంలో వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణకు చట్టభద్రత కల్పించాలని, డప్పు, చెప్పుకు రూ.2 వేల పెన్షన్, మాదిగలకు అసెంబ్లీలో, పార్లమెంట్‌లో జనాభా ప్రకారం ఎమ్మెల్యే, ఎంపీ టికెట్లు, గృహ నిర్మాణానికి రూ.3–10 లక్షల వరకు కేటాయించాలని డిమాండ్ చేశారు. దళితులకు దళిత బంధు కేటాయింపుల దగ్గర ఎమ్మెల్యేలు అవినీతికి పాల్పడ్డారని, హుజూరాబాద్ తరహా ప్రతి నియోజవర్గానికి 5 వేల మందికి దళిత బంధు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్ మల్లేశ్, నర్సింహ, బాలయ్య, శ్రీను, పాండు, జంగయ్య, మహేశ్ పాల్గొన్నారు.

కేసీఆర్‌తోనే దేశాభివృద్ధి

జవహర్‌నగర్‌లో ప్రగతి పనులు ప్రారంభించిన మంత్రి మల్లారెడ్డి



జవహర్‌నగర్‌లో ప్రగతి పనులను ప్రారంభిస్తున్న మంత్రి మల్లారెడ్డి, మేయర్ కావ్య, డిప్యూటీ మేయర్ శ్రీనివాస్

జవహర్‌నగర్: కేసీఆర్‌తోనే దేశాభివృద్ధి సాధ్యమని, దేశమంతా బీఆర్‌ఎస్ నినాదమే వినిపిస్తోందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. జవహర్‌నగర్ కార్పొరేషన్ పరిధిలోని 14, 13, 12, 27, 11, 10, 22, 9, 20, 5 డివిజన్లలో రూ.9 కోట్ల వ్యయంతో చేపట్టే ప్రగతి పనులకు మంత్రి మల్లారెడ్డి, మేయర్ మేకల కావ్య, డిప్యూటీ మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్‌తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి దేశ ప్రజలు అబ్బురపడుతున్నారన్నారు. తెలంగాణను బంగారు తెలంగాణ చేస్తానని సీఎం కేసీఆర్ చెప్పిన మాటలు అక్షర సత్యాలుగా మారాయన్నారు. గత ప్రభుత్వ హయాంలో జవహర్‌నగర్ అభివృద్ధికి నోచుకోలేదని, స్వచ్ఛమైన జవహర్‌నగర్‌గా మార్చిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. రాష్ట్రంలోనే జవహర్‌నగర్‌ను మోడల్ కార్పొరేషన్‌గా తీర్చిదిద్దుతానన్నారు. మిషన్ భగీరథతో ప్రతి ఇంటికీ తాగునీరు అందినట్లు చెప్పారు. అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో రాష్ట్రం ముందుందన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు ఏకే.మురుగేష్, శారదా మనోహర్‌రెడ్డి, జిట్టా శ్రీవాణిశ్రీనివాస్‌రెడ్డి, కుతాడి శ్రీకాంత్, సంగీతరాజశేఖర్, మునిగల సతీష్ కుమార్, గండి రాంచందర్, లక్ష్మీకృష్ణగౌడ్, రవి, సాయి, మేక లలితయాదవ్, లావణ్యసతీష్‌గౌడ్, కో–ఆప్షన్ సభ్యులు, బీఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షుడు కొండల్ ముదిరాజ్, స్థానిక నాయకులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మంత్రి మల్లారెడ్డికి పుష్పాభిషేకం..



కార్పొరేటర్ జిట్టా శ్రీవాణిశ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో మంత్రి మల్లారెడ్డికి పుష్పాభిషేకం

జవహర్‌నగర్‌లో ప్రగతి పనులను ప్రారంభించడానికి వచ్చిన మంత్రి మల్లారెడ్డికి పలు డివిజన్ల ప్రజలు బోనాలతో ఘనస్వాగతం పలికారు. 27వ డివిజన్‌లో కార్పొరేటర్ జిట్టా శ్రీవాణిశ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో డివిజన్ ప్రజలు వేదమంత్రోచ్చరణల మధ్య మంత్రి మల్లారెడ్డికి పుష్పాభిషేకం చేశారు.

పిట్టల గండి మైసమ్మ తల్లి సేవలో..

కీసర: బోగారం గ్రామరెవెన్యూ పరిధిలోని పిట్టలోళ్ల గండి మైసమ్మ తల్లి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం నిర్వహించిన పూజా కార్యక్రమాల్లో మంత్రి మల్లారెడ్డి పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ప్రతి సంవత్సరం భక్తులు పెద్ద ఎత్తున అమ్మవారి ఉత్సవాలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందన్నారు. భక్తులు ఉదయం నుంచే అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. మల్కాజ్‌గిరి పార్లమెంట్ బీఆర్‌ఎస్ ఇన్‌చార్జి మర్రి రాజశేఖర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు జలాల్‌పురం సుధాకర్ రెడ్డి, కీసర సర్పంచ్ నాయకపు మాధురి వెంకటేష్, సొసైటీ అధ్యక్షుడు రామిడిప్రభాకర్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ సభ్యులు రమేష్‌గుప్తా, జంగయ్యయాదవ్ తదితరులు అమ్మవారిని దర్శించుకున్నారు.



భోగారంలోని పిట్టలోళ్ల గండిమైసమ్మ సేవలో మంత్రి మల్లారెడ్డి

ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డిని పదవి నుంచి తొలగించాలి



మేడ్చల్‌లో ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేస్తున్న ముదిరాజ్‌లు



రాంపల్లిలో ఎమ్మెల్యే కౌషిక్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేస్తున్న ముదిరాజ్‌లు


మేడ్చల్: ముదిరాజ్‌ల పట్ల ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా మేడ్చల్‌లో ముదిరాజ్‌లు ఆయన దిష్టిబొమ్మను దహనం చేశారు. పట్టణంలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద మండల ముదిరాజ్‌లు నిరసన తెలిపి ఎమ్మెల్సీ దిష్టిబొమ్మను దహనం చేశారు. ముదిరాజ్‌ల పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసిన కౌశిక్‌రెడ్డి ఎమ్మెల్సీ పదవిని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ పదవి నుంచి తొలగించాలి

కీసర: ముదిరాజ్ విలేకరిని కులం పేరుతో దుషించడమే కాకుండా కిడ్నాప్ చేసి దాడి చేసిన ఎమ్మెల్సీ కౌషిక్‌రెడ్డిని తక్షణమే ఎమ్మెల్సీ పదవి నుంచి తొలగించాలని నాగారం మున్సిపాలిటీ రాంపల్లిలో స్థానిక ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఆయన దిష్టిబొమ్మను దహనం హరిప్రసాద్‌ముదిరాజ్, భరత్‌ముదిరాజ్, విజయ్‌ముదిరాజ్, భానుముదిరాజ్, రాజుముదిరాజ్, జగన్‌ముదిరాజ్, వెంకటేశ్‌ముదిరాజ్, శివముదిరాజ్, దయానంద్‌ముదిరాజ్, భానుప్రకాశ్‌ముదిరాజ్, భానుముదిరాజ్, బాబు ముదిరాజ్, రామ్‌ముదిరాజ్, గణేశ్‌ముదిరాజ్ పాల్గొన్నారు.

తొమ్మిదేళ్లలో బీఆర్‌ఎస్ చేసిందేమీ లేదు..

- రహదారులను పట్టించుకోని ప్రభుత్వం, మంత్రి
- రాంపల్లిలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో మహాధర్నా
- సింగిరెడ్డి హరివర్ధన్‌రెడ్డి, వజ్రేష్‌యాదవ్



రాంపల్లిలో మహాదీక్ష చేస్తున్న కాంగ్రెస్ నేతలతో దీక్ష విరమింపజేస్తున్న సింగిరెడ్డి హరివర్ధన్‌రెడ్డి, వజ్రేష్‌యాదవ్

కీసర: కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో చేపట్టిన అభివృద్ధి పనులు తప్ప బీఆర్‌ఎస్ ప్రభుత్వం ప్రజలకు చేసిందేమీ లేదని టీపీసీసీ అధికార ప్రతినిధి సింగిరెడ్డి హరివర్ధన్‌రెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్‌యాదవ్ అన్నారు. ఆదివారం రాంపల్లిలో కరీంగూడ–రాంపల్లి రహదారి విస్తరణతో పాటు నాగారం నుంచి రాంపల్లి మీదుగా ఘట్‌కేసర్ వరకు ఉన్న ప్రధాన రహదారి విస్తరణ పనులు చేపట్టాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించిన మహాదీక్ష కార్యక్రమానికి వారు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చర్లపల్లి కరీంగూడ రహదారిని కాంగ్రెస్ హయాంలోనే రేడియల్ రోడ్డుగా మార్చి జిల్లా పరిషత్ నుంచి ఆర్‌అండ్‌బీ రహదారిగా మార్చడం జరిగిందని, ఈ రహదారిని 9 ఏళ్ల కాలంగా బీఆర్‌ఎస్ ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. ఇక రాంపల్లి నుంచి కరీంగూడ ఓఆర్‌ఆర్ వరకు ఉన్న సింగల్ రోడ్డు ప్రమాదకరంగా తయారైందని, ఇటీవల కాలంలో ఈ రహదారి మీదుగా రాకపోకలు సాగించాలంటే అవస్థలు తప్పడం లేదన్నారు. ఇక రాంపల్లి చౌరస్తా నుంచి రాంపల్లి వయా ఘట్‌కేసర్ వరకు ఉన్న ప్రధాన రహదారి విస్తరణకు నోచుకోవడం లేదన్నారు. ఈ రహదారిలో వాహనాల రద్దీ విపరీతంగా పెరిగిపోవడంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నా ప్రభుత్వం, మంత్రి మల్లారెడ్డి పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా మంత్రి మల్లారెడ్డి స్పందించి 15 రోజుల్లో రోడ్డు విస్తరణ పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు. లేదంటే కాంగ్రెస్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటం చేస్తామన్నారు. అనంతరం మహాదీక్షలో కూర్చున్న కాంగ్రెస్ నేతలకు నిమ్మరసం ఇచ్చి దీక్ష విరమింపజేశారు. కార్యక్రమంలో మేడ్చల్ నియోజకవర్గ ఏ, బీ బ్లాక్ అధ్యక్షుడు వేముల మహేష్‌గౌడ్, పోచయ్య, నాగారం మున్సిపల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లోల లతకుమార్, కౌన్సిలర్ పంబాల సరితారమేష్, పంగహరిబాబు, పొలడుగుల పద్మ, సుశాంత్‌గౌడ్, మహిపాల్‌రెడ్డి, కందాడి శివరాం రెడ్డి, హరిప్రసాద్‌రెడ్డి, మీసాల మల్లేష్, శ్రీశైలం, సతీష్‌గౌడ్, పరమేష్‌గౌడ్, చీరకుమార్ తదితరులు పాల్గొన్నారు.